నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వానాకాలం వరిధాన్యము సేకరణకు సంబంధించి ధాన్యం కొనుగోలు కమిటీ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వానాకాలం వరి ధాన్యం కొనుగోలు చెపట్టాలని సూచించారు.గ్రేడ్-ఏ రకానికి క్వింటాల్‌కు రూ.2320/- సాధారణ రకానికి రూ.న2300/- మద్దతు ధర ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో (59) కేంద్రాలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అవసరం మేరకు.. కొనుగోలు కేంద్రాలు పెంచుతామని అన్నారు. ముందుగా రైతులకు టోకెన్లు జారీ చేసి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరం మేరకు.. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసు కోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున చెక్ పోస్ట్‌ల గట్టి నిఘా ఏర్పాటు చేసి పర్యవేంక్షిచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు,తాగునిరు, మరుగుదొడ్లు తదితర కనీస వసతులు ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్ చందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి, డీ.ఎస్.పీ, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - మరికల్

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని జిన్నార గ్రామం రైతు వేదిక ఆవరణ యందు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ జమిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీహరి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు మండలంలోని జిన్నారం, చిత్తనూర్, ఎగ్లాస్పూర్ కన్మనూర్, గ్రామాల లబ్ధిదారులకు 20 చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి గ్రామ గ్రామాన ప్రజల సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీల్, ఆర్ ఐ , సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, గోపాల్ రావు, మురళి, రెవెన్యూ సిబ్బంది , వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ - గట్టు

మానసిక ఒత్తిడీని అధిగమించడం ఎలా అనే అంశంపై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. హృదయ రాజు ఆదేశానుసారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే ఎస్ డీ రాజు అధ్వర్యంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ సైకాలజిస్ట్ సైకియాట్రిస్ట్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజు రోజుకు మారుతున్న సామాజిక సాంస్కృతిక, మానవ జీవన విధానం, మానసిక ఆరోగ్యం పైన తీవ్ర ప్రభావంచూపిస్తుందని, పట్టణీకరణ, వలసలు, నిరుద్యోగం, నేరాలు, హింస, ప్రకృతి విపత్తులు, ఒత్తిడీ, ఆందోళన, భయం, ఆసనం, నిరాశ ప్రభావం చూపుతున్నాయన్నారు.వీటిని అధిగమించేందుకు మంచి ఆలోచనలు మంచి ప్రవర్తన మంచి స్నేహితులు, ఎంతో అవసరమని ధ్యానం , యోగ లాంటిది చేయాలని పేర్కొంటూ విపరీతమైన ఆందోళన అర్థంలేని భయం ఉన్నప్పుడు మానసికపరమైన డాక్టర్లను కలవడం ఉత్తమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డీ రాజు , కళాశాల అధ్యాపక బృందం రాజగోపాల్, రాఘవేంద్ర , మహేష్ , భరత్ , రంగస్వామి , దిలీప్ కుమార్, విష్ణు , అంజి , శ్రీజ, సుప్రజ , గోపాల్ , రమేష్ , మోహన్ నర్సింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక మృతికి కారణమైన.. వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

.నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరిపై వేధింపుల కారణంగా ఆత్మహత్యాయత్నం ఆతర్వాత బాలిక చావుకు బాధ్యులైన వారిపై అత్యనేరం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డెర రాజేశ్వరి అనే మైనర్ బాలికను బండ్ల రాజశేఖర్ రెడ్డి అనే పేరుమోసిన సిడ్ ఆర్గనైజర్ తన ఇంట్లో పనికి పెట్టుకోవడమే గాక బాలిక పైన దొంగ తనం మోపి అవమానిస్తూ గద్వాల్ పోలీస్ స్టేషన్‌లో కాకుండా మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో బాలికపై కేసు పెట్టి పోలీసులతో అనేక విధాలుగా టార్చర్ చేసి ఆ బలికా ఆత్మహత్యయత్నానికి ఆతరువాత కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిందని, ఈ సంఘటన అత్యంత హేయమైన చర్యగా పేర్కొంటూ దీనికి పోలీసులు వత్తాసు పలుకుతూ బాలికను వేధింపులకు గురి చేయడమనేది పోలీసు వ్యవస్థకు పెద్ద మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చట్ట విరుద్ధ ప్రయత్నాలు చేసిన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి తో పాటు పోలీసు అధికారులు ఎవరైతే అమ్మాయి చావు కారణమైనారో వారి పై కలెక్టర్, ఎస్పీ సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిచో జిల్లా రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కాసీం , సీపీఐ నాయకులు ప్రకాష్, కార్మిక నాయకుడు ఎర్రన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ ,లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

వృద్ధులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించాలి

- సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 60 ఏండ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేక గదిలో చికిత్సలు నిర్వహించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణంలు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసి బొకేతో అభినందించారు. సీనియర్ సిటిజన్‌లకు ప్రతి మంగళ, గురు వారాలు ప్రత్యేక గదిలో చికిత్సలు నిర్వహిస్తున్నామని, వారికి ప్రత్యేకంగా ఫిజియోథెరపీ విభాగాన్ని కూడా ఏర్పాటు చేశామని, వృద్ధుల పట్ల ప్రత్యేక గౌరవభావంతో వ్యవహరిస్తామని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని సూపరింటెండెంట్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు అక్కినేని నారాయణరావు, ఎ.రాజసింహుడు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- రాష్ట్రంలో 65 ఐటిఐ కళాశాలలను ఏటీసీగా సెంటర్లుగా మార్పు
- పాలమూరులో మంత్రి విస్తృత పర్యటన
- ఏటీసీ సెంటర్‌కు శంకుస్థాపన, టాస్క్ స్థల పరిశీలన



నవతెలంగాణ-మహబూబ్ నగర్

రాష్ట్రంలో గత పదేళ్లలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యాప్రమాణాలను పెంచడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలో మంత్రి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రభుత్వ బాలికల ఐటీ కళాశాల ప్రాంగణంలో రూ.9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాలుర , బాలికల అదునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. ఐటీఐలను అప్ గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 65 ఐటీఐ కళాశాలలు టాటాకన్సెల్టెన్స్ భాగస్వామ్యంతో ఐటీసీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో బాలికల కళాశాలను ఏటీసీగా మార్చామని, త్వరలో బాలుర కళాశాలను కూడా ఏటీసీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఏటీసీ సెంటర్‌లో సాంకేతిక అడ్వాన్స్ ఆరు కోర్సుల్లో శిక్షణ ఉంటుందని, అనంతరం ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థుల్లో పోటితత్వాన్ని, నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు చేపడుతామన్నారు. అదేవిధంగా టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని, త్వరలో జిల్లా కేంద్రంలో టాస్క్ సెంటర్ ను ప్రారంభించుకుంటామన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కావడం వల్ల రానున్న రోజుల్లో ఇక్కడ స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన ఒక విభాగాన్ని ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా సాంకేతికపరమైన ఇంకూటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఇక్కడే ఎమ్మెల్యే తమ దృష్టికి తీసుకరావడం జరిగిందన్నారు. ఇక్కడ ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటుతో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో 50వేలు ఉద్యోగాలు కల్పించనట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక సువర్ణ ఆధ్యాయం ప్రారంభమైందన్నారు. జిల్లాలో మొట్టమొదటి దఫాగా మనకు కూడా ఒక అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఐటీఐ చేసే విద్యార్థులకు మంచి రోజులు రానున్నాయన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు నేషనల్ హైవే ఉందని, ఆ ప్రాంతాల్లో డ్రైపోర్టు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో కృష్ణానది పరిహార ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్, వైస్ చైర్మన్ షబ్బీర్, మార్కెట్ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ విజయకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను వేగవంతం చేయండి

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ-జడ్చర్ల

నియోజకవర్గంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలోనూ ప్రజలకు పనులు కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెటీరియల్ కాంపొనెంట్ కలిపి చేసే పనుల్లో భాగంగా తండాల్లో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి, సీసీ రోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓలు, ఉపాధి హామీ ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నిధులకు పరిమితి ఉండదని, ఎంత వాడుకుంటే అంత స్థాయిలో నిధులు వచ్చే అవకాశం ఉండటంతో నియోజకవర్గానికి వీలైనంత ఎక్కువ నిధులు వచ్చేలా బడ్జెట్‌ను రూపొందించాలని అధికారులను కోరారు. నియోజకవర్గంలో 57 వేల జాబ్ కార్డులు ఉండగా, 93 వేల మంది కూలీలు ఉన్నారని, గత ఆర్థిక సంవత్సరంలో జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో రూ.43 కోట్ల మేరకు ఉపాధి హామీ పనులు జరగగా ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకూ రూ.32 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్‌ను ఉపయోగించుకొని నిర్మాణాత్మకమైన పనులు కూడా చేపట్టే అవకాశం ఉందని గుర్తు చేసారు. ఈ నిధులతో ఎక్కువగా తండా పంచాయితీల్లో పంచాయితీ భవనాలను నిర్మించాలని, అవసరమైన ప్రతి చోటా సీసీ రోడ్లను నిర్మించడానికి కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో పాటుగా మట్టి రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉన్నచోట వాటిని నిర్మించాలని కోరారు. గతంలో ఉపాధి కూలీలకు ప్రతి వారం కూలీ డబ్బులు వారి బ్యాంకు అక్కౌంట్లలో పడేవని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ నిధులను ఇతర పథకాలకు అక్రమంగా మళ్లించడంతో ఉపాధిహామీలో పని చేసిన కూలీలకు కూలీ డబ్బులు రావడానికి నాలుగైదు నెలల సమయం పట్టేదని, దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులపై విముఖత చూపే పరిస్థితి ఏర్పడిందని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. దీనివల్ల ఉపాధి పనులకు కేటాయింపులు కూడా తగ్గిపోయాయన్నారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూలీ మొత్తాలను సాధ్యమైన త్వరగా చెల్లిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయపనులు జరుగుతుండగా వేసవి కాలంలో ఎక్కువ మంది కూలీలు ఈ పథకంలో పాల్గొని పనులు చేసుకొనేలా వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కాగా బాలానగర్‌లో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రైవేటు వ్యక్తులు కూల్చేసారని అధికారిక ఫోర్ మెన్ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినా ఈ విషయంగా వారిపై కేసు నమోదు చేసి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొనేలా చూడాలని బాలానగర్ ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీఓలు, ఉపాధిహామీ ఏపీఓలు, టీఏలు, ఇసిలున్నారు.

పంచాయతీ నిధులు దుర్వినియోగం.. రాజకీయ లబ్ధి కోసమే

- మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్



నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రం బల్మూరు గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం అయ్యాయని కొందరు స్వచ్ఛంద సంస్థ వరు చేస్తున్న ఆరోపణలు రాజకీయ లబ్ధి కోసమేనని మాజీ సర్పంచ్ శివశంకర్ ఉప సర్పంచ్ తిరుపతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీసీఆర్ స్వచ్ఛంద సంస్థ పేరుతో బల్మూరు గ్రామ పంచాయతీలు మూడు కోట్లకుపైగా అవినీతి జరిగినట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమే చేశారని, వాస్తవాలను తెలుసుకోకుండా మాపై అవినీతి నింద మోపడం ఎంతవరకు సమంజసమన్నారు. 2013 నుండి 10 ఏళ్ల పాటు గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు మూడు కోట్లకు పైన అయితే.. ఆ నిధులు మొత్తం మేమే స్వాహా చేస్తే గ్రామంలో అభివృద్ధి ఎట్లా జరిగిందన్నారు. గతంలో గ్రామంలో మంచినీళ్ల సమస్య తీవ్రంగా ఉండేదని ఏ కాలనీలో కూడా సీసీ రోడ్డు లేదని గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే ముందు గ్రామసభలు నిర్వహించి మాత్రమే చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి మాపై అనవసరమైన రాజకీయ దురుద్దేశంతో నిందలు మోపడం సరైంది కాదన్నారు. ప్రతిపనికి ప్రతి సంవత్సరం ఆడిట్ అధికారులు తనిఖీ చేశారని అధికారులు తేల్చలేని అవినీతిని స్వచ్ఛంద సంస్థ వారు ఎలా నిర్ధారిస్తారన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లాస్థాయి అధికారులు విచారణ జరిపి ఆడిట్ వివరాలను పరిశీలించాలని కోరారు. ఆడిట్ అధికారులు విచారణ జరిపి రికార్డులు పరిశీలించి సక్రమంగా ఉన్నాయని చెప్పడం జరిగిందని కానీ స్వచ్ఛంద సంస్థ వారు మాత్రం వ్యక్తిగతంగా నా మాపై రాజకీయ కక్షలతో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఈ విషయంపై తాము పోలీసులకు, పరువు నష్టం దావా కేసులు నమోదు చేస్తామన్నారు. అవినీతి జరిగితే తాము ఎలాంటి విచారణకైనా చట్టపరంగా సిద్ధమేనని కానీ ఇలాంటి తప్పుడు ఆరోపణలు రాజకీయ దురుద్దేశంతో చేయరాదని, తాము కూడా చట్టపరంగా స్వచ్ఛంద సంస్థ వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. సోషల్ మీడియాలో వాట్స్‌అప్ గ్రూపులలో స్వచ్ఛంద సంస్థల వారు ప్రచారం చేసుకుని హల్చల్ చేస్తున్నారని కానీ నిజానిజాలు సంబదిత అధికారలు తేలుస్తారని అనవసరంగా మమ్ములను బదునాము చేయరాదని వారు హెచ్చరించారు.

'సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి'

నవతెలంగాణ-ఉప్పునుంతల

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని సీనియర్ మేట్లు కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వం భరోసా కల్పించాలని మండలంలోని 14 మంది సీనియర్ మెట్లు డిమాండ్ చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 16ఏళ్ల నుండి సీనియర్ మేట్లుగా పని చేస్తున్న వారికి నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించే విషయంలో వీరిదే ముఖ్యపాత్ర కూలీలను పని దగ్గరకు తీసుకెళ్లి వాళ్లకు కొలతల ప్రకారంగా మేనేజ్‌మెంట్ ఇచ్చి పనులు ప్రారంభించి తిరిగి కూలీ లు ఇంటికి చేరే వరకు వారిని కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తులు సీనియర్ మేట్స్ అలాంటి వారికి గుర్తింపు లేకపోవడం బాధాకర విషయమన్నారు. 2006లో ఉపాధి హామీ పథకం ప్రారంభించినప్పటికీ 2008 నుండి సీనియర్ మేట్ వ్యవస్థ ఏర్పడిందన్నారు. 2020లో గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థను రద్దు చేస్తే అదే సమయంలో దేశంలో కరోనా వ్యాపించి బ్రతకడానికే కష్టంగా ఉన్న సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో సీనియర్ మేట్లను ఆయా గ్రామాల సర్పంచులు నియమించుకొని నెల జీతం ఇచ్చారు. అంతకు ముందు ఒక్కో కూలిపై 2 రూపాయల చొప్పున చెల్లించి ప్రజలకు ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని దినాలను కల్పించడంలో సీనియర్ మెట్లదే ముఖ్యపాత్ర. ఫీల్డ్ అసిస్టెంట్లు 10 ఆగస్టు 2022లో విధుల్లో చేరినప్పటి నుండి సీనియర్ మేట్లకు మొండిచేయే ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వారిని గుర్తించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో సీనియర్ మేట్లకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి నియమించాలని సీనియర్ మెట్లు చెంగళ్ల కృష్ణయ్య,కానుగుల తిరుపతయ్య దాసరాజు సైదులు, రాసల లాలూ, సాయిబాబు డిమాండ్ చేస్తున్నారు. 2021లో రాష్ట్ర సర్వర్‌ను రద్దు చేసి సెంట్రల్ సర్వర్ ను పునరుద్ధరించి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా సెమి స్కిల్డ్ మస్టర్ ను రద్దుచేసిన తర్వాత వారికి ఎలాంటి కూలీ రాకుండా అయిందని దాంతో 100 రోజులు పని దినాలు అయిపోయినవారికి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారో అదే ఇబ్బందులు సీనియర్ మెట్లకు వర్తిస్తుందని దాంతో పని చేపించే అవకాశం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి పాత పద్ధతిని అవలంబించి సీనియర్ మెట్లకు ఉపాధి అవకాశాన్ని కల్పించాలని కోరారు. గతంలో రాజకీయ నేతల వత్తిళ్ల వల్ల కొందరు మానేస్తే మిగిలిన వారిని ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయంమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి సీనియర్ మెట్లకు అవకాశం ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

పందెం కోళ్లకు వేలం..



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రాంగణంలో పందెం కోళ్ల వేలం పాట నిర్వహించిన న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రాంగణంలో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టులో కోడేరు పోలీసు వారు కోళ్ల పందెం స్థావరంపై దాడి చేసి క్రైమ్ నెంబర్ 122/2024 9(ii) గేమింగ్ యాక్ట్ క్రింద కేసు రిజిస్టర్ చేసి పట్టుకున్న 12 కోళ్లను కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి జ్యోత్స్న గుంటి వాటిని వేలం వేశారు. ఈ వేలంలో వచ్చిన మొత్తం రూ.39,650లు ప్రభుత్వ ఖజానాకు చెల్లించారు.

అల్వాల అర్జున్ గౌడ్‌కు సన్మానం



కొల్లాపూర్ రూరల్ : పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్వాల అర్జున్ గౌడ్‌ను జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం శోభారాణి సన్మానించారు.ఈ సందర్భంగా అర్జున్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఉపాధ్యాయ సంఘం అనేక సమస్యలు పరిష్కారంలో ముందు న్న సంఘంలో ఉన్నత పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. సమస్యలపై రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తర వంతు కృషి చేస్తానన్నారు. తనను సన్మానించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సెక్రటరీ ఆర్ కృష్ణ, రామ్మూర్తి, అబిదల్లి నరేందర్ రెడ్డి, ప్రవీణ్, విజయలక్ష్మి, సతీష్, శ్రీనివాసరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ల ఆలస్యంపై విద్యార్థులను వేధిస్తున్న నవోదయ కళాశాల యాజమాన్యం

- కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రభుత్వం నుంచి రావాల్సిన ఉపకార వేతనాలు ఆలస్యం కావడంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులను తమ యజమాన్యం పరీక్ష ఫీజులు కట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నారని శుక్రవారం కలెక్టర్ విజయేంద్ర బోయికి ఫిర్యాదు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో మొదటి, రెండు, మూడవ సంవత్సరం జీఎస్ఎం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఉపకార వేతనాలు కళాశాల యాజమాన్యం అకౌంట్‌లో పడకపోవడంతో ఇదే తడవుగా విద్యార్థులను యాజమాన్యం వేధింపులకు గురిచేస్తుందని, అందులో భాగంగానే ఈనెల 28న పరీక్ష ఫీజు చివరి అవకాశం ఉండగా తమ పేరెంట్స్‌ను తీసుకు వచ్చి కాలేజీ ఫీజు మొత్తం చెల్లించాల్సిందిగా విద్యార్థులను వేధిస్తున్నారని విద్యార్థినీలు కలెక్టర్‌ను కలిసి తమ బాధను వెల్లడించారు. దీంతో కలెక్టర్ కాలేజ్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి పరీక్ష ఫీజు కట్టించుకునేలా తగిన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. విద్యార్థులను వేధిస్తే యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదింటి ఆడబిడ్డ చదువు అండగా మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెంట్లవెల్లి

జటప్రోలు గ్రామానికి చెందిన సులిగురి ఉషమ్మ, వెంకటయ్య దంపతుల కుమార్తె ప్రహర్షకు నారాయణపేట మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రావడంతో ఆర్థిక ఇబ్బందులు వల్ల తమ కుమార్తెను చదివించలేకపోతున్నామని సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి స్పందించి వెంటనే తన ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా అ అమ్మాయి ఎంబీబీఎస్ చదవడానికి మొదటి సంవత్సరం ఫీజు రూ.75వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్ చదువు పూర్తయ్యే వరకు ఇంకా మూడు సంవత్సరాల ఫీజు తన ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తామని అమ్మాయికి భరోసాను ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా తమ విన్నపాన్ని తెలుసుకొని తమ కుమార్తె ఎంబీబీఎస్ చదువుకు ఆర్థిక సహాయం అందజేసి ఎంబీబీఎస్ పూర్తి అయ్యే వరకు అండగా ఉంటానన్న మర్రి జనార్దన్ రెడ్డికి రుణపడి ఉంటామని అమ్మాయి తల్లిదండ్రులు తెలిపారు.

నూతన మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఫిట్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం అధ్యక్షులు తిప్పరాజు మల్లేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణ ఇంచార్జి కొంకటి శేఖర్, ఫిట్ రాష్ట్ర కార్యదర్శి విష్ణు వర్ధన్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొనమెని నాగరాజు, ఉపాధ్యక్షులుగా గుమకొండ కురుమయ్య, గుమకొండ శివుడు, ముచ్చు బాలపీరు, జనరల్సెక్రటరీగా రవి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాటం విష్ణు, వళ్ళేపోగు విష్ణు, గుంటి శేఖర్, బొల్లె స్వామి, ఎండి.అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-పెబ్బేరు

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండ ల అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్‌షిప్ చెల్లించాలంటూ తాసీల్దార్ లక్ష్మీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేండ్ల నుంచి విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ చెల్లించలేదన్నారు. దీంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో పేద విద్యార్థులు పైచదువులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, సందీప్, బాలు పాల్గొన్నారు.

గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు సన్మానం



నవతెలంగాణ- వనపర్తి

జోగులాంబా గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వనపర్తి జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణను శుక్రవారం వనపర్తి, గద్వాల జిల్లాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. అలాగే ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ గా బాధ్యతలు చేపట్టిన కొత్తకోటకు చెందిన శివయాదవ్‌ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గంజిపేట రాజు, వనపర్తి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొత్తగళ్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికాని యాదయ్య, గద్వాల నాయకులు వెంకటేష్, అకేపోగు రాజు, ప్రవీణ్‌కుమార్, రేకులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ- వనపర్తి

ప్రణాళికాబద్ధంగా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టోరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం వరి కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా గ్రామ పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, సన్న రకం ఎన్ని , దొడ్డు రకం ఎన్ని పెట్టాలనేది పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఏ రైతు తన ధాన్యాన్ని ఎక్కడ ఏ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్ళాలి అనేది వ్యవసాయ విస్తీర్ణాధికారి ద్వారా రైతుకు సమాచారం వెళ్లాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు, టార్పాలిన్‌ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం నగేష్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిఆర్డీఏ పీడీ ఉమా దేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, అధికారులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

పశు గణన సర్వే పకడ్బందిగా నిర్వహించాలి

జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ పశు గణన సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను మొబాయిల్ యాప్ ద్వారా గణించాల్సి ఉంటుందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే సిబ్బందికి పశువుల సమగ్ర సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్డిఓ పీడీ ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపిక



నవతెలంగాణ-వనపర్తి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్య లుగా వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిలీల, ఏ. లక్ష్మీ ఎంపికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల్లో వారు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలోకి తీసుకున్న రాష్ట్ర కమిటీ నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహాసభలో తీసుకున్న భవిష్యత్ కర్తవ్యాలను అమలు చేస్తూ రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, మహిళల సమస్యలపై నిరం తరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలూ స్థానిక సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడికి పరామర్శ



బాల్యానాయక్‌ను పరామర్శిస్తున్న జిల్లా కార్యదర్శి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

ఈనెల 23వ తేదీన తెల్లరాళ్లపల్లి గ్రామంలో ఆటో యాక్సిడెంట్‌కు గురై, హైదరాబాద్లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, పానగల్ మండల కార్యదర్శి బాల్య నాయక్‌ను శుక్రవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ పరామర్శించారు. బాల్య నాయక్ త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, వనపర్తి ప్రజా వైద్యశాల సిబ్బంది శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రైతు పరిశ్రమ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అప్పు తగ్గిస్తూ, అభివృద్ధి సాధించాలంటే, రైతులు ఆర్థికంగా ఎదగాలంటే రైతులను పరిశ్రమగా భావించి రైతు పరిశ్రమ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. చాలామంది రైతులు ఆర్థిక సమస్యలతో సతమతమ వుతున్నారని కావున రైతు పరిశ్రమ బిల్లు శాశ్వత పరిష్కారం అవుతుందన్నారు. కావున రైతు పరిశ్రమ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతు ఐక్యమత్య సంఘం జిల్లా అధ్య క్షుడు పాండురంగ, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ సాగర్, జి నాగన్న సుధాకర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా రామన్ గౌడ్

నవతెలంగాణ -పెబ్బేరు

జాతీయ వెనుకబడిన కులాల (బీసీ) సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, వనపర్తి జిల్లా ఇంచార్జి,పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన ఎస్.రామన్ గౌడ్ ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్ రవీంద్రభారతిలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం పర్యటించి మండల, గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం కల్పించన శ్రీనివాస్ గౌడ్‌కు, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి జిల్లా బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ -మదనపురం


మదనపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, నాయకులు ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట సింగిల్ విండో డైరెక్టర్ కుర్వ నర్సింహులు, రాములుగౌడ్, పరశురాం రెడ్డి, డిఎస్ నారాయణ, బాలకృష్ణా రెడ్డి, బ్రహ్మయ్య చారి, యాదయ్య చారి, గుగ్గిళ్ల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులు ప్రతిపక్ష పాత్ర పోషించాలి

- ప్రజా సమస్యలను వెలికి తీయాలి
- నవతెలంగాణ వర్క్ షాప్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులు ప్రతిపక్షం పాత్ర పోషించాలని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అనసూయ మినీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నవ తెలంగాణ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ ప్రతినిధి ఏ.పరిపూర్ణం అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విలేకరుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు జబ్బార్ ముఖ్య అతిథిగా హాజరై రాజకీయ అంశాల గురించి ప్రస్తావిస్తూ జర్నలిస్టులంటే ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పనిచేయాలని సూచించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రతిపక్షం పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పునాదిగా మారాలని సూచించారు.



వర్క్ షాప్‌లో ప్రసంగిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉండే వివిధ ఛానళ్లు, పత్రికలు ఆయా యాజమాన్యాల శ్రేయస్సు కోరి లాభాపేక్షతో పనిచేస్తున్నాయన్నారు. కానీ గత 50 ఏళ్లుగా ప్రజాశక్తి దినపత్రిక వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని తెలంగాన రాష్ట్ర ఏర్పాటుతో నూతన ఒరవడితో ప్రజల ముందుకొచ్చిన నవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టులంతా ప్రజల ఎజెండానే తమ ఎజెండాగా పెట్టుకొని పని చేయాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్తగా వస్తున్న చట్టాలు వాటి విధివిధానాలు, ప్రభుత్వాల తీరు ప్రజల ఆకాంక్షలు వంటి వాటిపై స్పష్టత కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిస్టుల పాలిత ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అందుకు కారణం మార్క్సియిజమేనని తెలిపారు. వాస్తవాలకు దూరంగా కాకుండా ప్రజల ఆర్థిక బలోపేతానికి పనిచేసే కమ్యూ నిస్టులు లౌకికవాదులు ప్రజాస్వామ్యానికి మేలు చేసే అవకాశాలున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక లోకానికి వ్యతిరేకంగా చట్టాలను రూపకల్పన చేయడం, ఏకపక్షంగా వాటి అమలుకు నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి చర్యలతో దేశ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వం బాధ్యతఅన్నారు. వాటిని అమలు చేసే వరకు జర్నలిస్టులు ప్రజల పక్షాన అక్షర యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ ఏడీవీటీ జనరల్ మేనేజర్ ఏ.వెంకటేష్, బుక్‌హౌజ్ మేనేజర్ వాసు, మఫిషియల్ ఇన్చార్జి వేణుమాధవ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ కార్తీక్, డెస్క్ ఇన్‌చార్జి భాస్కర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం ఉమ్మడి జిల్లాలోని డివిజన్ ఇన్‌చార్జిలు, విలేకరులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

- ప్రేమ్ టైలర్ నానమోని మన్యం



సమాజంలో విపరీతంగా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నివారిం చాలని, అందుకు జర్నలిస్టులు ముఖ్య భూమిక పోషించాలని ప్రేమ్ టైలర్ నానమోని మన్యం అన్నారు. సమాజసేవలో భాగంగా సమాజానికి కొంతైనా చేయాలన్న తపనతో తన సొంత ఖర్చులతో శుక్రవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో జర్నలిస్టులకు ఆయన స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి చేయడంలో జర్నలిస్టుగా తమ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించడానికి పేపర్ సంచులను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరియావరణ పరిక్షణ కోసం కృషి చేస్తున్న మన్యంను నవతెలంగాణ మేనేజర్లు ఏ.వెంకటేష్, వాసు, మఫిషియల్ ఇన్చార్జి మేణు మాధవ్, మేనేజర్ కార్తీక్, ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం, విలేకరులు రాము, బాబు, మైకెల్, విజయ్ తదితరులు సన్మానించారు.

దాశరథి రచనలు ఆదర్శనీయం

- ఎస్పీ రావుల గిరిధర్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగేందర్‌గౌడ్

నవతెలంగాణ-వనపర్తి

మహాకవి దాశరథి కృష్ణమాచార్య రచనలు ఆదర్శనీయమని ఎస్పీ రావుల గిరిధర్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగేందర్‌గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ గిరిధర్, విశిష్ట అతిథిగా యుగంధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక "పునాస" సంచికను వారు ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ దాశరథి జీవితం మరియు సాహిత్యం గురించి విద్యార్థులకు వివరించి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు.



యుగేందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు, ఎస్పీ గిరిధర్

చెడు అలవాటకు బానిసలు కాకుండా చక్కగా చదువుకోవాలని యుగేందర్‌గౌడ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్, సాహిత్య వేత్తలు డా.నాశేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి, అర్ధ చంద్ర ప్రకాశ్‌రెడ్డి, పాలడుగు సరోజినీదేవి, డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జు మల్లయ్య, యం.రంజిత్ కుమార్, నాయకులు సంపత్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, ఆంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివగౌడ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెబ్బేరు సంతస్థలం వద్ద ఉద్రిక్తత

- 60 మంది అనుచరులతో సంతదారులు మూసేందుకు రియల్ వ్యాపారి యత్నం
- అడ్డుకున్న పట్టణ ప్రజలు, నాయకులు
- ఇరువర్గాల మధ్య తోపులాట



రియల్‌ఎస్టేట్ వ్యాపారులను అడ్డుకుంటున్న ప్రజలు, స్థానిక నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో సంత స్థలం విషయంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. శుక్రవారం తెల్లవారుజామున రియల్ వ్యాపారి నీలంగౌడ్ రాయలసీమకు చెందిన 60 మందితో పాటు యంత్రాలతో వచ్చి సంత స్థలానికి వెళ్లే దారులు మూసివేసేందుకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నీలం గౌడ్‌ను అడ్డగించారు. ఈ సందర్భంగా తోపులాట జరిగి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంది. ప్రజలు, వ్యాపారులు అధిక సంఖ్యలో తరలిరావడంతో నీలంగౌడ్ అక్కడి నుంచి వెళ్లి పోయాడు. పట్టణ ప్రజలు అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి సుభాష్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోనెల బాలస్వామి మాట్లాడుతూ పట్టణంలోని వేణుగోపాల్ స్వామి ఆలయానికి చెందిన 30.19 ఎకరాల భూమిని ఆలయ పూజారులు ధూప దీప నైవేద్యం పేరుతో అనుభవిస్తున్నాడన్నారు. అందులో 20 ఎకరాల భూమిలో పెబ్బేరు సంత జరుగు తోందన్నారు. ఈ సంత వల్ల పెబ్బేరు మున్సిపాలిటీకి కోట్లల్లో ఆదాయం సమకూరడంతో పాటు వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. కాగా పూజారి ఆలయ భూమిని రికార్డుల్లో సొంతభూమిగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారి నీలం గౌడ్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆయన దాదాపు 60 మంది అనుచరులతో వచ్చి జేసీబీ సాయంతో సంత స్థలానికి వెళ్లే బాటలను తవ్వ కంకర వేస్తుండడంతో పట్టణ ప్రజలు అడ్డుకున్నారన్నారు. వేలాది కుటుంబాలకు జీవనోపాధికి అడ్డు తగ లడం సరైనది కాదన్నారు. ప్రాణాలైనా అర్పిస్తాం కాని సంత భూమిని వదిలేది లేదన్నారు. సంత స్థలం సాధించుకునేందు కు పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలన్నారు. ఆలయ భూమి రియల్ వ్యాపారుల పాలు కాకుండా దేవాదాయ శాఖాధికారులు, ప్రభుత్వం సహకరించాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి నీలం గౌడ్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంత గుత్తేదారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సమష్టిగా పోరాడుదాం: మున్సిపల్ పాలకవర్గం

వేలాది కుటుంబాలకు జీవన ఆధారమైన సంత స్థలం కోసం సమిష్టిగా పోరాడుదామని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి అన్నారు. శుక్రవారం సాయంత్రం పుర కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ స్థలం పరిరక్షణ కోసం ప్రజలతో పాటు పరిరక్షణ సమితి, పార్టీల కతీతంగా పోరాడి స్థలాన్ని సాధించుకుందామన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు రాయలసీమ నుండి 50 మందికి పైగా తీసుకొచ్చి పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. దీన్ని ప్రతి ఘటించి స్థలాన్ని సాధించుకునేందుకు పాలకవర్గం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రామకృష్ణ, పార్వతీ మహేందర్, సుమతి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



రియల్ వ్యాపారిపై ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న ప్రజలు, స్థానిక నాయకులు



సంతకు వెళ్లే దారిని మూసివేసేందుకు పోసిన కంకర

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

బాలకార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై రాణి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బాల కార్మికులకు పనిలోకి పంపించకుండా బడికి పంపించాలని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికుల చట్టాల గురించి అవగాహన కల్పించారు. గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు బాల కార్మిక నిర్మూలన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు అరికట్టాలని, గ్రామ స్థాయిలో అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, సీడీపీఓ, సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన వికలాంగులు



నవతెలంగాణ-వీపనగండ్ల

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించే ఎన్ఆర్‌డీ రాష్ట్ర 4 మహాసభలకు వనపర్తి జిల్లా నుంచి ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు ప్రభు స్వామి, ప్రధాన కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో వికలాంగులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాథ్, భాగ్యలక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి, చెన్నయ్య, వికలాంగులు మంగమ్మ సిద్దు, చిన్న గట్టయ్య, బంగారయ్య, చిట్టి, తిరుపతయ్య గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రైతు సదస్సుకు తరలిరండి

నవతెలంగాణ -పెబ్బేరు

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే ప్రజా రైతు సదస్సుకు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని కంచిరావుపల్లి, బున్యాదిపురం, కొత్త పాత సుగూర్లు, బూడిదపాడు, ఈర్లదిన్నె, పెంచికలపాడు తదితర గ్రామాల్లో పర్యటించి పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై ప్రజా రైతు సదస్సుకు జన సమీకరణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సదస్సుకు మాజీ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు వస్తున్నారని రైతులు, ప్రజలు స్వఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, వడ్డె రమేష్, గోవింద నాయుడు, వీరస్వామి, మధు, యాదగిరి, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెబ్బేరు

మండల పరిధిలోని తోమాలపల్లె గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు విష్ణు యాదవ్ లివర్ సంబంధ వ్యాధితో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విష్ణు యాదవ్‌ను సన్మానించి రూ. 25వేల ఆర్థిక సాయం చేశారు. ఈసందర్భంగా విష్ణుయాదవ్ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈర్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్, నాయకులు రాముడు నాయుడు, చంటి, ఆశోక్, ఉమేష్ గౌడ్,జి.ఎల్లస్వామి, మహాదేవయ్య, శీనుయాదవ్, బోరింగ్ శ్రీనివాసులు, జి.శివ కుమార్, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు

నవతెలంగాణ -పెద్దమందడి

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేపట్టి విద్యా, ఉద్యోగాల్లో అమ లు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు డిమాండ్ చేశాడు. పెద్దమందడి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం భవనంలో మాదిగ యువకులు, కుల పెద్దలతో శుక్రవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మాదిగలను నమ్మించి డీఎస్సీ ఫలితాల్లో వర్గీకరణ అమలు పరచకుండా మాదిగ, ఉప కులాల విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాజకీయంగా బొంద పెడతామని, తక్షణమే విద్యా ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విద్య ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకర ణను తక్షణమే అమలు చేయాలంటూ జడ్చర్ల లో నిర్వహించనున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమన్న, హనుమంతు మాదిగ దేవేందర్, వెంకటస్వామి, ప్రవీణ్, కురుమూర్తి, నవీన్, కృష్ణయ్య నరసింహ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-పెబ్బేరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల సమస్యలపై నిరసన తెలిపేందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనే వనపర్తి రైతు నిరసనలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంగా మార్పు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 13 కోట్లతో ఎన్టీఆర్ స్టేడియం, పార్కు సిమ్మింగ్ పూల్, అన్ని రంగాల అభివృద్ధి చేయడమే నా ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంగా మార్పు చేస్తామన్నారు. రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తూ స్టేడియంకు అవసరమైన ఏర్పాట్లకు త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మార్కండేయ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కులు సుందరీ కరణ, స్విమ్మింగ్ పుల్ వంటి వాటిపైనే ప్రధానంగా దృష్టి పెట్టి ఒక మంచే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. స్టేడియంలో నూతనంగా అన్ని హంగులతో ప్రేక్షకులు కూర్చొని వీక్షించే విధంగా గ్యాలరీలు రోడ్ల విస్తరణ ఐమాక్స్ లైట్స్‌తో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభమవుతాయి. పట్టణ ప్రజలకు ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా పార్కును ఇంకా అన్ని రకాల అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్, అధికారులు, ప్రజాప్రతినిధులున్నారు.

మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తాం : ఎస్సై

నవతెలంగాణ-అచ్చంపేట



మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని అచ్చంపేట రమేష్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై నవతెలంగాణ తో మాట్లాడారు. పట్టణంలో యువకులు త్రిబుల్ రైడింగ్ చేస్తున్నారు ఇక చెల్లదని వారిని పట్టుకొని వారిపై కేసులు కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు అధికంగా కనిపిస్తున్నాయి. యాజమాన్యం వెంటనే నెంబర్ ప్లేట్ పెట్టుకోవాలని హెచ్చరించారు. వ్యాపారులు రోడ్డుకిరి వైపులా అలా వస్తువులు పెడుతున్నారు. బాటసారులకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది కావున వాటిని తొలగించాలని సూచించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలు రోడ్డు మీద నిలిపి సామాన్లు అన్లోడింగ్ లోడింగ్ చేసుకున్నట్లు గుర్తిస్తే.. జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఉదయయం 8గంటల లోపు, రాత్రి 8 గంటల తర్వాత వ్యాపారస్తులు తమ సామాన్ల ను లోడింగ్, అన్లోడింగ్ చేసుకోవాలని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడడానికి ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని సూచించారు.

తిమ్మాజీపేటలో ఇంటింటి సర్వే



నవతెలంగాణ - తిమ్మాజిపేట

డబ్ల్యూహెచ్వో థీమ్ నేషనల్ ఫ్యామిలీ హెల్త్ టీం ఇంటింటి సర్వే చేసినట్లు డాక్టర్ ఇస్మాయిల్ తెలిపారు. ఒక ఫ్యామిలీలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన హెల్త్ స్కీమ్స్ ఏమేమి అందుబాటులో ఉన్నాయ, ప్రతి కుటుంబంలో ఎలాంటి స్కీములు లబ్ధి పొందుతున్నారు. హైపర్టెన్షన్ బీపీ, షుగర్ కు సంబంధించిన మాత్రలు ఎంతమందికి అందుతున్నాయ లేదా అనే వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ స్కీమ్ లో ఏమైనా హెల్త్ ఇషఉ్యస్ ఉన్నట్టయితే దానికి సంబంధించిన ఆపరేషన్స్ గాని డయాలసిస్ కు సంబంధించినవి గాని ఇంట్లో ఎవరికైనా స్కీమ్స్ అందుబాటులో అందుతున్నాయా లేదా అని పూర్తి వివరాలు తెలుసుకొని రాసి వాళ్ళు సర్వే రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాల్సి ఉంటుందని అన్నారు.

600 కిలోల నల్ల బెల్లం పట్టివేత

- ఐదుగురిపై కేసు నమోదు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో రెండు రోజులుగా జరిపిన దాడులలో 600 కిలోల నల్ల బెల్లం పట్టుకుని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు మోటార్ సైకిల్‌లను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ వెంకటరెడ్డి తెలిపారు. వంగూరు, కల్వకుర్తి, ఊరుకొండ మండలాల పరిధిలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శారదా బృందం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కిష్టంపల్లి తండా నుంచి 12 లీటర్ల నాటుసారా తీసుకొస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఉరుకొండ మండలంలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారుల దాడులలో దాదాపు 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా నాటుసారా విక్రయించిన, నాడుసారా కాసిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సారాయి అమ్ముతున్నట్లు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ప్రతి శుక్రవారం పొడి దినంగా పాటించాలి



నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రతి ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రత పాటిస్తూ, ఇంటిలో నీటి నిల్వ పాత్రలను ప్రతి శుక్రవారం పూర్తిగా శుభ్రం చేసి పొడిగా కొద్దిగా సేపు ఉంచడంతో దోమల లార్వా నియంత్ర చేయవచ్చునని బిజినపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిచే శుక్రవారం మండలంలోని మంగనూరు గ్రామంలో నిర్వహిస్తున్న పొడిదినం కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి వారం పొడిదినం పాటిస్తే దోమల పుట్టుక, లార్వా నియంత్రణ చేయవచ్చునని ఇంటి యజమానులకు సూచించారు. దోమ కాటు వ్యాధుల నియంత్రణతో ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, పి.జ్యోతి, ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, పద్మ, అనిత, నాగమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది ఖాతల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారు అన్ని రంగాలలో రాణించే అవకాశముంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. ముఖ్యంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో పనిచేసి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా నాయకులు పడకండి వెంకటేష్, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ- వంగూరు

మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నిర్మాణ పనుల పురోగతిని శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ కొండారెడ్డిపల్లిలో రూ.2 కోట్ల 50 లక్షలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరుగుతున్న పాలశీతలీకరణ కేంద్రాన్ని, కొండారెడ్డిపల్లి గేటు నుండి కొండారెడ్డిపల్లి గ్రామ శివారు వరకు రూ.20 కోట్లతో 3.9 కిలోమీటర్ల నాలుగు లైన్ల రహదారి పనులను పరిశీలించి, పురోగతి పనుల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వంగూరు గ్రామ శివారులో ప్రతిపాదించిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు కేటాయించిన స్థలాన్ని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.గ్రామంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న నాలుగు లైన్ల ఆర్ అండ్ బీ రోడ్డు పనులతో పాటు, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు, గ్రామంలో సెంట్రల్ లైటింగ్ పనుల వారిగా ఎప్పటిలోగా పూర్తి అవుతాయో వివరాలను కలెక్టర్ శాఖల వారీగా అధికారులతో అడిగి తెలుసుకున్నారు . మెయిన్ రోడ్డు నుండి మిషన్ భగీరథ మెయిన్ పైపులై కోసం విడుదలైన రూ.2 కోట్లతో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారుల ఆదేశించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జీవీ.రమేష్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల అధికారులు కల్వకుర్తి, వంగూరు తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



పశు గణనను కచ్చితత్వంతో చేపట్టాలి కలెక్టర్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నేటి నుంచి 21వ జాతీయ పశు గణన ప్రారంభం అయిందని, జిల్లాలో పశుగణనను కచ్చితత్వంతో చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లావ్యాప్తంగా కచ్చితత్వంతో గణాంకాలు నమోదు చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో పశు గణన వాల్పోస్టర్లు, నియమావళి పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. పశు గణన ప్రక్రియలో పాల్గొని సిబ్బంది వివరాలను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి.రమేష్‌తో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నెలల పాటు 20 మండలాలు, 4 మున్సిపాలిటీలు పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. ఇందుకు 20 మంది పశుగణనకర్తలు, 78 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణన కర్తను కేటాయించామని, జిల్లాలోని అన్ని కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు కలెక్టర్‌కు పశు సంవర్ధక శాఖ అధికారులు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏడీ డాక్టర్ జ్ఞాన శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు సర్జన్లు, డాక్టర్ రాజేష్, డాక్టర్ జీవిత, ప్రవీణ్, సంతోష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే..

ప్రజాభవన్ ముట్టడిస్తాం



- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు

సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని క్యాటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ నుంచి పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాలు లేక మున్సిపల్ కార్మికుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్యాటగిరిల వారి వేతనాలు చెల్లించకుండా కార్మికులతో శ్రమ దోపిడీ చేయిస్తున్నారన్నారు. కార్మికులకు రావాల్సిన వేతనాలు కూడా చెల్లించకుండా వారి సొమ్మును బోగస్ పేర్లతో దోచుకుంటున్నారని ప్రశ్నిస్తే పనిలోంచి తీసేస్తున్నారన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, సేఫ్టీ పరికరాలు, కనీసం రోడ్లు ఊడ్చడానికి పొరకలు కూడా ఇవ్వకుండా వారితో పని చేయించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికులకు క్యాటగిరిల వారిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శేఖర్, యమపోతుల శేఖర్, కురుమయ్య, మహేష్, శేఖర్, రమేష్, బాలరాజు, కృష్ణయ్య, వెంకటయ్య, నారాయణ, దశరథం, మల్లేష్, కృష్ణయ్య సంధ్య, ఎల్లమ్మ, లక్ష్మీ పద్మ, భూదేవి, కళావతి, కృష్ణవేణి, కృష్ణమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ వర్కర్ల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు రాకుంటే వాళ్ళు ఎలా జీవిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తునాయని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. ప్రమాద బీమా సౌకర్య రూ.10లక్షలు చెల్లించి, కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30 వేలు ఇవ్వాలన్నారు.





ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకోవాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నమ్మ లక్ష్మి, చందు, చెన్నమ్మ, పద్మ చిన్న నరసింహ, అమ్ములమ్మ రజిత తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : మండల పరిషత్ కార్యాలయం ముందు వివిధ గ్రామ పంచాయతీల కార్మి కులు 9 నెలలుగా బకాయిలు ఉన్న వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు బి.రాములు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడారు. మండలంలో 38 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. చందాపూర్‌లో తొలగించిన ఇద్దరు జీపీ కార్మికులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నింటినీ వారం రోజులలోపు పరిష్కారం చేయకపోతే విధులు బహిష్కరించి ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, కార్మికుల యూనియన్ అచ్చంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు జి వేమయ్య, ఎం.బాలస్వామి, శ్రీను, పులిజాల గంగయ్య, మహిళలు పద్మమ్మ, పార్వతమ్మ, బొమ్మనపల్లి, వెంకటేష్, నడింపల్లి, హుస్సేనమ్మ లక్ష్మమ్మ, చిట్టి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి 8,600 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ పెండింగ్‌లో ఉందన్నారు.ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరమవుతున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.8,300 కోట్లు వెంటనే విడుదల చేయాలని పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్ విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. తక్షణమే స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థుల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి పది నెలలు కలుస్తా ఉన్న నేటి కూడా విద్యా శాఖ మంత్రిని కేటగించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, తరుణ్, నాయకులు సుల్తాన్, సుధాకర్, శివ, భగత్ సింగ్, అంజి, కళ్యాణ్, అభినవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని వెలమల్లపల్లి గ్రామంలో లెవెన్ కె.వి ఇళ్లపై ఉండి పది సంవత్సరాలు వచ్చిన కూడా గత ప్రభుత్వం వినిపించుకోలేదని, ప్రస్తుతం ఉన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంబడే స్పందించి ఇచ్చిన మాట తప్పకుండా లెవన్ కేవీ మరమ్మతులు చేపట్టారు అని గ్రామ అధ్యక్షులు ఉడుత మల్లేష్ తెలిపారు. అదేవిధంగా వెనుమలపల్లి గేటు దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అది కూడా స్పందించి తగు న్యాయం చేస్తానని తెలిపారు అని అన్నారు. పనులను కూడా త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.

ఈ సందర్భంగా వెల్మల్లపల్లి గ్రామ యువకులు అందరు కలిసి స్థానిక ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో మండల ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్, బసవలింగం గెలవల్ రావు, అంజి, నాగేష్ , మల్లేష్ సైదులు దేవేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి తోరణం.. విద్యుత్ శాఖ మేలుకో

- కాసారం లేక కట్టెకు చుట్టారు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల వ్యాప్తంగా చాలా గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, తీగల పరిస్థితి దారుణంగా ఉంది. ఏం మాత్రం గాలి విచిన, రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లిన ప్రమాదం జరగక తప్పదనే విధంగా తీగలు కిందికి వేలాడుతున్నాయి. మండలంలో రాయిచెడు గ్రామ పరిధిలోని బీటీ రోడ్డుపై ఉన్న తీగలు కిందికి వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. రోజుకు ఈ మార్గం నుంచి వాహనాలు రాకపోకలు కొనసాగుతుంటాయి. ముఖ్యంగా ఈ దారి నుండే ఆర్టీసీ బస్సు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో వివిధ గ్రామాల ప్రజలు స్కూల్ పిల్లలు ఈ బస్సులోనే ప్రయాణం చేస్తుంటారు. ఈ ప్రాంతానికి వచ్చేసరికి భయభ్రాంతులకు గురై ఊపిరి పీల్చుకుంటున్నారు. వాహనదారులు రైతులు సైతం విద్యుత్ శాఖ తీరుపై మండిపడుతున్నారు. గతంలో ఈ గ్రామ పరిధిలోనే ఈ దారిలో విద్యుత్ తీగలు కిందికి వేలాడి ఉన్న కారణంగా ఆర్టీసీ బస్సుపై భాగంలో తగిలి ముగ్గురు కాలేజీ పిల్లలు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. అలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు మేలుకొని కిందికి వేలాడుతున్న తీగలను పైకి బిగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా అంజయ్య

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎం.అంజయ్యను నియమిస్తూ ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులు జారీ చేసింది. అంజయ్య ప్రస్తుతం ఇదే డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కళాశాలలో 6 ఏళ్లుగా పని చేస్తున్నందున కళాశాల స్థితిగతులపై పూర్తిస్థాయి అవగాహన ఉందని కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ప్లాట్లు క్రమబద్ధీకరించుకోండి

- మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-అచ్చంపేట

ఎల్ఆర్ఎస్ ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం సూచించారు. వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో దరఖాస్తు చేసుకున్న స్థలలాను ఆయన పరిశీలించారు. ఈనెల 31 వరకు క్రమబద్ధీకరనకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. క్రమబద్ధీకరించని స్థలలాలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరగదని సూచించారు. కావున దరఖాస్తుదారులు గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించి క్రమబద్ధకరించుకోవాలని ఆయన సూచించారు.

టీకాలు తప్పనిసరి : పశు వైద్యాధికారి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పశువులకు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలో గోరిట, ఎదిరేపల్లి, అమ్మపల్లి గ్రామాలలో శుక్రవారం పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు టీకాలు వేశారు. గ్రామాలలో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.



కొనసాగుతున్న వ్యాసరచన పోటీలు

నవ తెలంగాణ - నారాయణపేట

అక్టోబర్ 21 నుంచి 31వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. పోలీస్ అధికారులు సిబ్బందికి వ్యాసరచన పోటీలను నిర్వహించి నట్లు అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ తెలిపారు. సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగు పరచడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్సై నుంచి పై స్థాయి అధికారి వరకు దృఢమైన శరీరంలో దృఢమైన మనసు అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసుల స్మృతి గా వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పోటీలకు వీరి పేర్లను జిల్లా నుంచి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను అందరూ పోలీస్ అధికారులు సద్విని యోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన మున్సిపల్ కార్మికులు



నవతెలంగాణ - నారాయణపేట

మున్సిపల్ ఒప్పంద, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో నారాయణపేట మున్సిపల్ కార్మికులు హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం దగ్గర జరిగే మహాధర్నాకు శుక్రవారం బయలుదేరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మహాధర్నకు వెళ్తున్న వాహనాలను శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పట్టణాలలో పరిశుభ్రత, మంచినీరు అందించడం, వీధి దీపాలను వెలిగించడం తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని. శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పరిపాలనలో కార్మిక వర్గం అరి ఘోషకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో మున్సిపల్‌వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు హనుమంతు,కోశాధికారిసాయిలు,నాయకులుగోపి ,నరసింహ, గోవిందు ఉన్నారు.

కలెక్టరేట్ ఏవోకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

2022 - 2023 సంవత్సరము లలో నారాయణపేట జిల్లా బాలల సంరక్షణ జిల్లా అధికారిగా పనిచేసిన డీజే కుసుమ లత అధికార దుర్వినియోగం పై సమగ్ర విచారణ చేపట్టాలని శుక్రవారం కలెక్టరేట్ ఏవో జయసుధ కు ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షులు బాలప్ప , సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కోసం శిశు సంక్షేమ శాఖ పరిధిలోని డీసీపీఓ పోస్టు తక్షణమే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో డీసీపీఓ గా పని చేసిన డీజే కుసుమ లత అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా బాలల సంరక్షణ అధికారిగా కొనసాగుతూనే గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ కళాశాలలో రెగ్యులర్ పీజీ చేశారని పది రోజులకోసారి విధులకు హాజరవుతూ గతంలో ఉన్న డీడబ్ల్యూ వేణుగోపాల్ సహకారంతో నెల మొత్తం వేతనం పొందిందని, అదేవిధంగా అధికార దుర్వినియోగంకు పాల్పడిన ఆమెపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు .ఈ విషయం అప్పట్లో పత్రికలలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని పత్రికల్లో వచ్చిన క్లిప్పులు ఏఓ కు చూయించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి , జిల్లా అధ్యక్షులు పవన్, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు




నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లాలో ఉన్న చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అన్నారు. నేతన్నకు చేయూత పథకంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చేనేత , జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా యణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కృషి వల్ల గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేతన్నకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం నుంచి దాదాపు రూ. 8 కోట్ల రూపాయలను నేత కార్మికులకు మంజూరు చేయించడం జరిగిందన్నారు. చేనేతకు ప్రసిద్ధి గాంచిన నేతన్న లకు అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే చేనేత కార్మికులకు సైతం ప్రభుత్వం రుణమాఫీ చేయబోతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేనేత కార్మికులకు ప్రాముఖ్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణభట్టాడ్, మార్కెట్ వైస్ చైర్మన్ కొనంగేరి హను మంతు, పార్టీ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ ఎండీ.సలీం, పేట చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు, నాయకులు సరాఫ్ నాగరాజు, మారుతీ, శంకర్, అంబు, చిట్టెం రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

- మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

శుక్రవారం నా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని ధరూర్ మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రైతులను కోరారు. గద్వాల శాసనసభ్యులు బండ్లకృష్ణమోహన్ రెడ్డి ఆధ్వ ర్యం లో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గద్వాల పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సౌజన్యంతో జరగబోయే గద్వాల రైతు సేవాసమితి గద్వాల నియోజకవర్గంలోని రైతులకు అవగాహన కల్పించే విధంగా రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు.. ఎన్‌సీసీ విద్యా ర్థులకు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ పర్యవేక్షకులు నరసి ంహులు, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ ఆశా కార్యకర్త పుష్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమా రెడ్డి , ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలు తక్షణమే విడుదల చేయాలని నారాయణపేట మండల తహసీల్దార్ అమరేందర్ కృష్ణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రూ.8,300 కోట్ల స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలన్నారు. అదే విధంగా స్కాలర్షిప్‌లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక మార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరేన మౌలిక సదుపాయాలు లేక సతమతం అవుతున్నారన్నారు. విద్యారంగా సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నియోజక వర్గ ఇన్చార్జిలను అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని , విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజులు తీసుకోవాలని అన్నారు. విద్య హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ కుమార్, భాను ప్రకాష్, నవీన్, శివ కుమార్ లతో పాటు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

జీ.పీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : టీయూసీఐ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ (అనుబంధం) ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల జనరల్ బాడీ నిర్వహించి, ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఎంపీడీవో సుదర్శన్‌కు మెమోరండం సమర్పించారు. ఈ ధర్నాకు టీయూసీఐ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ,తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ టీయూసీఐ (అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఎదిరింటి నర్సిములు, కార్యదర్శి బోయిన్‌పల్లిరాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వా లని, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల నుంచి ఆరు నెలలవరకు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట మండలంలో గ్రామ పంచాయతీలలో దాదాపు119 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జీతాలను వెంటనే చెల్లించకుంటే ఆందోళనకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల జీతాల సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నరసింహ, కృష్ణయ్య, రాజు, శ్రీను, హనుమంతు, రాములు, లక్ష్మి, మల్లేష్, అంజలమ్మ, చెన్నమ్మ, నారాయణ, శ్రీను, రవి కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న.. డ్రైనేజీ నిర్మాణ పనులు



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలకేంద్రంలోని పాత కుర్వ గేరి వీధిలో భ్రమరాంబిక మల్లికార్జున శివాలయం దగ్గర ఉన్న డ్రైనేజీ పనులు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయని మరికల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ యువకుమండలి అధ్యక్షులు జే.మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా జే.మల్లేష్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి డ్రైనేజీ సమస్య శివాలయం దగ్గర ఉన్నదని, ఈ విషయంపై జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డిని సంప్రదించగా డ్రైనేజీ పనులకు కావలసిన సిమెంటు, ఇసుక, రాయి అందజేసి డ్రైనేజీ పనులు ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. సూర్యమోహన్ రెడ్డికి కాలనీవాసులు ,జై మల్లయ్య , ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా వ్యతిరేక విధానాలపై ..

సంఘటితంగా పోరాడాలి : పీడీఎస్‌యూ



నవ తెలంగాణ - నారాయణపేట

కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయి కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యారంగా సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పీడీఎస్‌యూ నాయకులు మహేష్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఆర్థిక పరమైన అవస్థలు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్, డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్‌లలో మంచి ర్యాంకులు సాధించిన ప్పటికీ, ప్రభుత్వ ప్రైవేటు కళాశాల లో డబ్బులు కట్టి టీ.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులు చదివే హాస్టల్స్, రెసిడెన్షియాల్స్‌లలో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్,కాస్మోటిక్ చార్జీలు, స్కాలర్షిప్‌లు పెంచకపోవడం పాలకులకు విద్యారంగం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. హాస్టల్స్ లలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అను కూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచక పోవడంతో పౌష్టికాహార లోపంతో కూడిన ఆహారం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు లేక ఇరుకు గదులలో చెప్పుకోలేని అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని గ్రూప్ -1 ఉద్యోగాలకు ప్రధాన అడ్డంకిగా మారిన జీవో నెంబర్ 29 ని తక్షణమే రద్దు చేసి, జీవో నెంబర్ 55 ప్రకారం నియామకాలు చేపట్టాలని, లేకపోతే అన్ని విద్యార్థి, నిరుద్యోగ యువతను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో నూతన పీడీఎస్‌యూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షులుగా కవిత, కార్యదర్శిగా హరికృష్ణక్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా మేఘన, అనీల్ తోపాటు 15 మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహకార కార్యదర్శి గౌస్, వెంకటేష్, నాయకులు మహేష్, సాగర్, రాజు తో పాటు నాయకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం

- తపస్ మండల అధ్యక్షుడు కృష్ణ



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమే తపస్ ధ్యేయం అని తపస్ మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. మండలంలోని సమస్తపూర్ , కొల్లూర్ , చిన్నపొర్ల పెద్దపొర్ల , ఎడివెల్లి, మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి , పులిమామిడి , అవుసలోని పల్లి మెగ్దుంపూర్, ఎర్గట్‌పల్లి, బాపూర్ గ్రామాలలో నూతన ఉపాధ్యాయులచే సభ్యత్వం నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని, పీఆర్సీని తొందరగా అమలు చేయాలన్నారు అనంతరం తపస్ గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే మూడు డీఏలు అమలు చేస్తామని ప్రకటించిన ఇప్పటివరకు ఒక డీఏ కూడా ప్రకటించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న డీఏలను , పీఆర్సీ తదితర బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, నరసింగప్ప, బస్వేష్, పృథ్వీరాజ్ , నర్సిములు, ఆనంద్, స్వప్న, కిరణ్, హాజీ బాబా, శివరాజ్, సంతోష్, అనిత, మహేష్, శివాని స్వరూప రాణి గోదావరి మంజుల పాల్గొన్నారు.

ప్రజాపాలనా.. పోలీస్ పాలనా..?

- చిత్తనూరు ఇథనాల్ కంపెనీ బాధిత గ్రామాలను సందర్శించే హక్కు మాకు లేదా
- ప్రజలను కలవకుండా అడ్డగించిన మరికల్ పోలీసులు
- మా జిల్లా ఎస్పీ అనుమతి లేదు



నవతెలంగాణ - మరికల్

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని అక్కడి ప్రజలు గత కొంత కాలంగా ఉద్యమిస్తున్నారు. ఆ కంపెనీ ఉత్పత్తి ప్రారంభమైతే దానివలన కలిగే నష్టాలను తెలుసుకోవడానికి ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభమై ఉన్న చిత్తనూరు ఇథనాల్ కంపెనీ చుట్టుపక్కల ఉన్న బాధిత గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజల సాధక , బాధలు తెలుసుకోవడానికి, వాతావరణం, గాలి, నీటి కాలుష్యాలను ప్రత్యక్షంగా పరిశీలించటానికి గురువారం రాత్రి 25-10-2024న గుండ్లంపల్లి గ్రామ ప్రజలు వందమంది రెండు బస్సులలో బయలుదేరి శుక్రవారం ఉదయం మరికల్‌కు చేరుకున్నారు. మరికల్ పోలీసులు వారిని అడ్డగించి మీరు చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ పరిసర గ్రామాలకు వెళ్లడానికి వీలులేదని, మా జిల్లా ఎస్.పి అనుమతి లేదని చెప్పి వారందరినీ భయపెట్టి బస్సుల డ్రైవర్లను బెదిరింపులకు గురిచేసి వారి వాహనాలలో పోలీసులు ఎక్కి మరీ ఎస్కార్ట్ వాహనాలతో వెంబడిస్తూ మహబూబ్ నగర్, జడ్చర్ల దాటించి హైదరాబాద్ వైపుగా తరలించారు. అక్కడి ప్రజలు ఈ గ్రామాలను పరిశీలిస్తే చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వల్ల జరిగిన గాలి, నీటి, జలకాలుష్యాలు ఎక్కడ బయటపడతాయేనని, కంపెనీ చేస్తున్న విధ్వంసం తెలిస్తే అక్కడ ఉద్యమం ఉధృతం అవుతుందనే భయంతో వారిని బాధిత గ్రామాలకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నారాయణపేట జిల్లా పోలీసు అధికారుల చర్యలతో చట్టం, న్యాయం, ప్రజాస్వామ్యం అనేవి ఒట్టి మాటలేనని ఆచరణలో అగ్రకుల పాలకవర్గ నియంతృత్వం కొనసాగుతున్నదని ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కెసిఆర్ ప్రభుత్వ అడుగుజాడలలో నడుస్తున్నదని తేలిపోయిన విషయాలన్నింటినీ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధిజీవుల దృష్టికి తీసుకపోవడానికి హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించాలని ప్రయత్నం చేశామని, కానీ నిర్మల్ జిల్లా ఎస్.పీ, డీ.ఎస్.పీ లు బస్సు డ్రైవర్లకు ఫోన్లు చేసి మీరు నేరుగా మీ గ్రామాలకి వెళ్లకుండా ఎక్కడికైనా వెళితే మీ బస్సులను సీజ్ చేస్తామని బెధిరించడంతో చేసేదేమీ లేక వారు వారి సొంత గ్రామాలకు వెళ్లిపోయారు. గత సంవత్సరం బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 అక్టోబర్ 22న చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు పోరాటంపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి బాధిత రైతులపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించి జైలు పాలు చేసి ఆ పోరాటాన్ని క్రూరంగా అణిచివేశారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఘోరంగా ఓడించారు. గత పాలకులకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీగా ప్రజాపాలన ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బాధిత రైతులు, పోరాట కమిటీ నాయకుల పై రౌడీషీట్లు పెట్టి కంపెనీకి మద్దతుగానే మేముంటామని, గత పాలకులకు మాకు తేడా లేదని ప్రకటించుకున్నారు. ఆనాడు ఇథనాల్ రద్దుకై జరిగిన ఉద్యమంలో నేటి ఎమ్మెల్యేలు జీ. మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పాల్గొని ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని మాట్లాడిన వారు నేడు ఆ ఊసే ఎత్తకుండా బాధిత ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించడానికి పూనుకున్నారు. ఈ పరిస్థితులు ఈవిధంగానే కొనసాగితే , ఆనాడు బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తప్పక పడుతుందనే విషయాన్ని మరచి పోవద్దని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు ఎమ్. రాఘవాచారి, డీ. చంద్రశేఖర్, ఎస్ఎం ఖలీల్, జె చక్రవర్తి. గుర్తు చేశారు.

మాళింగరాయ జాతరకు..

బియ్యం అందజేత



నవ తెలంగాణ - క్రిష్ణా

కర్నాటక మహారాష్ట్ర సరిహద్దున ఉన్న హులిజయంతి మాళింగారాయ జాతర మహోత్సవాల సందర్భంగా అన్న దానానికి, మండలంలోని కుర్వ సంఘం ఆధ్వర్యంలో 30 క్వింటాళ్ల బియ్యం, ఐదు క్వింటాళ్ల బెల్లం, ఐదు క్వింటాళ్ల రవ్వను శుక్రవారం ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా కుర్వ కులస్తుల ఆరాధ్య దైవమైన మాళింగారాయ జాతర సందర్భంగా అక్కడ జరిగే మహా దాసోహనికి ఈ ప్రాంతం నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అంతకకుముందు కనకదాస్ విగ్రహానికి పూజలు చేసి కుర్వ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ మాట్లాడారు. ప్రతి ఏడాదికి హులి జయంతి జాతర సందర్భంగా నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో మండలం నుంచి భక్తులు,బియ్యం, బెల్లం,రవ్వ పంపించినట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్ర మంలో కుర్వ సంఘం నాయకులు సురేష్, కృష్ణ మండల అధ్యక్షులు మహా లింగ,బాలరాజ్,రాజు, కిరప్ప, సైబన్న, అంబన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ క్వారీని రద్దు చేయాలి

- బ్లాస్టింగ్ వల్ల ప్రమాదం జరిగిన బాధ్యులకు నష్ట పరిహారం చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ



నవతెలంగాణ - గట్టు

అక్రమ మైనింగ్ క్వారీని రద్దు చేయాలని, బ్లాస్టింగ్ వల్ల ప్రమాదం జరిగిన బాధ్యులకు నష్ట పరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ భారత్ మాల ఆరు రహదారులరోడ్డు నిర్మాణంలో భాగంగా గట్టు మండలంలోని సల్కాపురం, జోకాన్ గట్టు, తారపురం గ్రామాల మధ్యలో రాయపురం గ్రామ శివారులో సర్వే నంబర్ 199 లోగల గుట్టవద్ద మెగా కంపెనీ సబ్ కాంట్రాక్ట్‌లో భాగంగా ఏపీపీ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ టెండర్ దక్కిం చుకోవడం జరిగిందన్నారు. గతంలో ఈ మైనింగ్‌కు అనుమతి లేదని చాలా సందర్భాల్లో ప్రమాదాలు జరిగి ఒక కార్మికుడు మరణించడంతో క్వారీని రద్దు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అను మతులు లేకుండా బ్లాస్టింగ్ చేయడంవల్ల రాళ్లు పొలాలలో పడు తున్నాయని, దీంతో రైతులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గతంలో రైతులు మొత్తుకున్న పట్టించుకోకుండా గురువారం సాయంత్రం బ్లాస్టింగ్ చేయడం వల్ల పొలంలో పనులు చేసుకుంటున్న సంద తిమ్మప్ప, నవీన్, సరోజమ్మ, పద్మ లతో పాటు మహిళా కూలీలపై రాళ్లు వచ్చి మీద పడడంతో ప్రమాదం గురై హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సల్కా పురం జోకన్ గట్టు గ్రామాల ఇల్లు కూడా పునాథులు కంపించి ఇల్లు బీటలు బారాయని అన్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు పోవాలంటే భయాందోళనలకు గుర వుతున్నారని వాపోయారు.దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే క్వారీని రద్దుచేసి బాధ్యులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్య దర్శి ఏ. నర్మద , సీఐటీయూ నాయకులు స్వామి, శాంతన్న, రెడ్డప్ప , కార్మిక సం ఘం నాయకులు భీమేష్ ,నరసింహ రైతు తిమ్మప్ప, కృష్ణ,రామప్ప పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



నవ తెలంగాణ - ధరూరు

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ధరూర్ మండల విద్యాధికారి రవీంద్ర బాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను,రికార్డుల పరిశీలన, సామాన్లు భద్రపరచు గది, వంట రూమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీ ఆర్ పీ నరసింహులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓలపై వేధింపులు తగవు

- బీఆర్ఎస్ నాయకులు బండారి సునంద్



నవతెలంగాణ - గట్టు

డిజిటల్ క్రాప్ సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలపై సస్పెన్షన్ వేటు వేయడం దారుణం అని బీఆర్ఎస్ నాయకులు బండారి సునంద్ , స్వేరో జిల్లా ఉపాధ్యక్షులు రఫీలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ..పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు, ఇతర శాఖల సహాయంతో కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు మేలు చేసేందుకు ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాలని .. 1500 కొత్త ఏఈఓల పోస్టులను సృష్టించి 2601 రైతు వేదికలను ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణలో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఎనలేనిది అని అప్పటికీ వారికి పనిభారం పెరుగుతుందని మళ్లీ సర్వే చేయించి దాదాపు 350 కొత్త క్లస్టర్ల ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే వాటిని మంజూరు చేసి కొత్త వారిని నియమించాలని , ఏఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం, ఏజెన్సీలకు పనిని అప్పగించడం చేయాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేకు విడుదలైన నిధులను ఎందుకు పక్కదారి పట్టిస్తున్నారని ప్రశ్నించారు. కొత్తగా నిరుద్యోగులకు కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఈఓలలో అత్యధికులు మహిళలు ఉన్నారన్నారు . క్రాప్ సర్వే పేరుతో వారిని నిర్మానుష్య వ్యవసాయ కమతాలకు ఎలాంటి రక్షణ లేకుండా ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 49 రకాల విధులు నిర్వహిస్తున్నారన్నారు, ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని, ఏఈఓల సస్పెన్షన్‌ను ఖండించారు.

గట్టు మండలంలో .. పర్యటించిన కేంద్ర బృందం

నవతెలంగాణ - గట్టు

గట్టు మండలాలలో చేపడుతున్న పనులను కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూదన్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జల శక్తి అభియాన్ కింద గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిత రాలకు నీటి కొరత లేకుండా స్వచ్ఛమైన తాగునీరందించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నారి శక్తి సే జనశక్తి అనే నినాదంతో నీటి సంరక్షణలో మహిళలు భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో చేపడుతున్న రూఫ్ గార్డెన్ నీటిని నిల్వ చేసే విధానాన్ని, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నేటి పొదుపు, నేటి అవసరాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, శ్రీనివాస్, ఎంపీడీవో చెన్నయ్య, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



జిల్లా మహాసభలకు తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - అలంపూర్



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలకు శుక్రవారం అలంపూరు, లింగనవాయి గ్రామ శాఖల నుంచి సీపీఐ(ఎం) నాయకులు తరలివెళ్లారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు ఎంవీ రమణ పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ మహాసభ నందు గడిచిన మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించి భవిష్యత్తుల్లో నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించి కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు అలంపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు, రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న, బీ.నరసింహ, వెంకటస్వామి, అలీఅక్బర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి .. పోరాటాలను ఉధృతం చేద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేసి తమ చివరి శ్వాస వరకు దోపిడీ, పీడనల నుంచి ప్రజలను విముక్తి చేసేవరకు పోరాడాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సీపీఐ(ఎం) కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్లో సీపీఐ(ఎం) మూడవ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల సందర్భంగా పార్టీ జెండాను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ ఎగురవేశారు. అనంతరం అమరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని, కుల, మత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ, పీడన నుంచి విముక్తి చేయడానికి సీపీఐ(ఎం) కార్యకర్తలు తన చివరి శ్వాసవరకు పోరాడాలని అన్నారు. పాలకులు ఎవరు అధికారంలోకి వచ్చిన తమపెట్టుబడి దారి పంథాను మార్చు కోరని, వ్యవస్థలో అసమానతలు ఉండాలని కోరు కోవడం పెట్టుబడిదారీ విధానం సహజ లక్షణం అని అన్నారు. మతోన్మాదాన్ని ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా రెండింటిని మేళవించి పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. నిర్బంధాలు , ఆటంకాలు ఎన్ని ఎదురైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త దీక్షతో పనిచేయాలని అన్నారు. గత దశాబ్ద కాలంలో బీజేపీ పాలనలో చట్టబద్ధ రాజ్యాంగ బద్ధ సంస్థలు నిర్వీర్యమయ్యాయని, అన్ని వ్యవస్థల్లోకి రాజకీయ జోక్యం పెరిగి విజ్ఞాన శాస్త్రం వెనకకు వెళుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉత్పత్తిదారు ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని దిగుమతులపై ఆధారపడి వినియోగదారి ఆర్థిక వ్యవస్థగా మార్చారని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి సహ అనేక అంతర్జాతీయ సంస్థలు దేశతిరోగమనాన్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్న బీజేపీ పాలకులు నిరంకుశంతో ముందుకు వెళ్తున్నారని విమర్శించారు. దేశ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తూ పాలన కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ విధానాలపై ప్రాంతీయ పార్టీలు మేలు కొనకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ మహాసభలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు రామన్ గౌడ్ తదితరులు హాజరై తమ సందేశాన్ని ఇచ్చారు. వర్తమాన ప్రపంచానికి కమ్యూనిస్టు పార్టీల అవసరం ఉందని, అధికారంలో ఉన్న లేకున్నా పీడిత ప్రజల వైపు పోరాడేది ఎర్రజెండా లేనని అన్నారు. కమ్యూనిస్టులు బల హీన పడటం అంటే పీడిత ప్రజల తమ ప్రశ్నించే హక్కును కోల్పోవడమేనని అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం పరితపిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజలు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, న్యాయవాదులు ప్రాగటూరు లక్ష్మణ్ మధుసూదన్ జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు , జీ.రాజు , వీవీ నరసింహ, పరంజ్యోతి, మద్దిలేటి, ఉప్పేర్ నరసింహ, ఈదన్న, నర్మద , రమేష్, వివిధ మండలాల కార్యదర్శులు ఆంజనేయులు, దేవదాసు , గంగన్న, ఈశ్వర్ , విజయ్ కుమార్, మండలాల సీపీఐ(ఎం) కార్యకర్తలు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న ప్రజానాట్యమండలి ..

జిల్లా మూడవ మహాసభలో సిద్ధాంతాలు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆశన్న, అధ్యక్షులు అలీ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సుంకన్న, సుబ్బారాయుడు, ఈదన్న పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ స్థాయిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని మండలాల ఆర్.ఐ లు, ఎం.పీ.ఓలు, ఇరిగేషన్ ఏ.ఈ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ, ఆర్.ఐ, ఏ.ఈ లు సమన్వయంతో పని చేసి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వారంలో ఒకసారి ఈ మూడు విభాగాల అధికారులు సమావేశమై పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుదారునికి కాల్ చేసి వారి దరఖాస్తులపై అవసరమైన సమాచారం సేకరించుకొని పరిష్కరించాలన్నారు. సకాలంలో స్పందించని వారిని గుర్తించి ప్రత్యేక జాబితా తయారు చేయాలని అన్నారు. ఎం.పీ.ఓలు ప్రతి రోజు కనీసం 100 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు స్వయంగా కాల్ చేయాలన్నారు. పంచాయతీ సెక్రటరీ తమ పనులను సక్రమంగా నిర్వర్తించే ఈ విధంగా డీ.పీ.ఓ.కు సూచించారు. అసిస్టెంట్ ఇంజినీర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఐ లు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రొహిబిటెడ్ ల్యాండ్స్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూములు, సీలింగ్ ల్యాండ్స్ అంశాలపై శ్రద్ధ వహించి నమోదు చేయాలని అన్నారు. భూములు నీటి వనరుల పరిధిలో ఉన్నాయా లేదా అనేది ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని సూచించారు. సర్వేనంబర్ వారీగా వర్గీకరించి సులభంగా దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిఅధికారి వారికి కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, డీ.పీ.ఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న,అన్ని మండలాల ఆర్.ఐలు, ఎం.పీ.ఓ లు, ఇరిగేషన్ ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును .. విజయవంతం చేయండి

- మాజీ ఎంపీపీ విజయ్ కుమార్



నవతెలంగాణ - గట్టు

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో జరగబోయే గద్వాల రైతు అవగాహన సదస్సు ను విజయవంతం చేయా లని గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9:00 నుంచి సాయంత్రం 6:00 వరకు స్థలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ (గంజి) ,మన గట్టు మండలంలోని మన గ్రామాల సాగు భూమికి అనుగుణంగా వివిధ పంటలైన ఆహార. వాణిజ్య పంటలు ఆయిల్ ఫామ్ డ్రాగన్ ఫ్రూట్,అవకాడో, ఆపిల్, ఒక్క, నిమ్మగడ్డి, మెకాడమియా, పనస, ఖర్జూర, కోకో,వెదురు బొంగు,హైడ్రోపోనిక్, కసావ,మిరియాలు.. సాగుకే అవగాహన కోసం వ్యవసాయానికి సంబంధించిన శాస్త్రవేత్తలు పద్మశ్రీ అవార్డు గ్రహీతలు, రిటైర్డ్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, హైడ్రో ఫోనిక్స్ స్పెషలిస్టులు తదితరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. మండలానికి సంబంధించిన గట్టు మండలంలోని గ్రామాల రైతు సోదరులు యువకులు ప్రజలు , ప్రజాప్రతినిధులు , సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్
- రుణమాఫీని పూర్తి చేయకపోతే త్వరలో అసెంబ్లీని ముట్టడిస్తాం
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యా ప్తంగా రుణమాఫీ కానీ రైతులు భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. భారీ ఎత్తున రైతులు కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ బయటకు వచ్చి తమ విన్నపాన్ని వినాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ బయటకొచ్చి వినతిపత్రం స్వీకరించి త్వరలో ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి రుణ మాఫీ కానీ ప్రతి కుటు ంబానికి రుణమాఫీ అయ్యే టట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలుగా వస్తున్న ఇప్పటికి రెండు లక్షల లోపు రుణమాఫీ కాలేదని అన్నారు. పెట్టుబడి సాయంగా రైతులకు ఇస్తామన్న రైతు భరోసాకు దిక్కు లేదని విమర్శించారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, భూమి పాస్ పుస్తకంలో పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నాయన్నా సాకుతో కూడా రుణ మాఫీ చేయడం లేదని వెంటనే ఈ సమస్యపై కలెక్టర్, బ్యాంకర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు. ఒక వైపు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేశామని గొప్పగా చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ కానివారు ఎందరో ఉన్నారని, కలెక్టర్ దగ్గరకు వచ్చిన రైతులను చూస్తే అర్థమవుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోతే జోగులాంబ గద్వాల జిల్లా నుంచి భారీ ఎత్తున రైతులు అసెంబ్లీకి చేరుకొని నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చాక అమలు చేయకుండా అనేక వంకలు చెప్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ అవతారం చేస్తోందని, ప్రశ్నించే వారిని అణగదొక్కుతూ విద్యార్థులపై లాఠీచార్జీ చేస్తూ అమానుష చర్యలకు దిగుతుందే తప్పా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, వెంకట్రాములు, గట్టు, ధరూర్, మల్దకల్ , మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవింద్, విష్ణు, నాయకులు తిమ్మ ప్ప, ప్రేమ్ రాజ్, నజుముల్లా, శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి విజయ్, రాముడు లక్ష్మన్న సర్వేశ్, పరుష, గజేంద్ర, రాము, మునెప్ప, అమరేష్, అంజి, హనుమేష్, సురేష్, ఆంజనేయులులతో పాటు రుణమాఫీ గాని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్లందొడ్డిలో గర్భకోశ వ్యాధి .. నివారణ చికిత్స శిబిరం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని మల్లెందొడ్డి గ్రామంలో మండల పశువైద్యాధికారులు డా!యామిని సాయి , డా!ఉష , డా!వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశావ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 2 గేదెలకు లింగనిర్ధారిత కృత్రిమ గర్భధారణ చేశారు. 9గేదెలు 6ఆవులలో చూలు పరీక్ష, ఎదకు రాని పశువులకు పరీక్షించి చికిత్స అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాన్నారు. పశువుల పోషణ , పశు గ్రాసాల సాగు పై అవగాహన కల్పించారు. లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే 90శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడా దూడలు పుట్టి రైతులకు పశుపోషణ మరింత లాభసాటిగా మారుతుం దన్నారు. 286 తెల్లపశువులు, 164 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర వీ ఏ, ప్రగతి వీ ఏ, అర్జున్ సింగ్ వీఏ, రామాంజనేయులు, రాము , రమేశ్వరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అంత్యక్రియల్లో.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

మల్దకల్ : మండలంలోని బిజ్జారం గ్రామానికి చెందిన బాలిక రాజేశ్వరి అంతేక్రియల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరణానికి కారకుడైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్‌రెడ్డిపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్ర నిర్బంధాల మధ్య, కుటుంబ సభ్యులను ఒత్తిడి చేసి అంత్య క్రియల నిర్వహించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సుందర్‌రాజు, ప్రజాసంఘాల నాయకులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ , తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు నీల నరసింహులు , తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కో కన్వీనర్ తీన్మార్ మల్లన్న టీం కేటీదొడ్డి మండల్ కన్వీనర్ తిరుమలేష్, మల్దకల్ మండల కన్వీనర్ తిరుమల్‌లు పాల్గొని బాలిక మృతికి కారకులైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి పై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

